వర్ధన్నపేట: కలెక్టర్ సత్యశారదను సత్కరిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

నర్సంపేట: మహిళా సంఘం సభ్యురాలిని సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ చౌరస్తా: మహిళా సిబ్బందిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్

దుగ్గొండి: మహిళలను సన్మానిస్తున్న ఎంపీవో శ్రీధర్‌గౌడ్

ఘనంగా మహిళా దినోత్సవం

- వాడవాడలా వేడుకలు
- అతివలకు ఆత్మీయ సత్కారం
- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- కలెక్టర్ సత్యశారద

వరంగల్: కేక్ కట్ చేస్తున్న మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు

వర్ధన్నపేట, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మండలంలోని బొక్కలగూడెం(వెంకట్రావుపల్లె)లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తోపాటు మహిళా అధికారులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా మహిళలకు ప్రభుత్వపరంగా ఎలాంటి పనులు అప్పగించినా సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని వివరించారు. అలాగే, మండలకేంద్రంలో బాలవికాస ఆధ్వర్యంలో ఉదయం మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వర్ధన్నపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం చేపట్టి మహిళా హక్కులు, చట్టాలపై వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఎంపీడీవో వెంకటరమణ పాల్గొన్నారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుండాలి

వరంగల్: మహిళలు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో ముందుండాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వరంగల్‌లోని బల్దియా కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన వేడుకలకు మేయర్, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా కార్పొరేటర్లతో కలిసి వారు కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. మహిళలు వాటిని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గ్రేటర్ వరంగల్‌లో బల్దియా ఆధ్వర్యంలో 5 మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. 1550 మహిళా సంఘాలకు లింకేజీ రుణాలు అందించామన్నారు. గ్రేటర్ పార్కుల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ నగర పాలనలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. అనంతరం మహిళా పారిశుధ్య కార్మికులతోపాటు మహిళా సంఘాల సభ్యులు, హార్టికల్చర్ విభాగంలోని మహిళా కార్మికులను మేయర్, కమిషనర్ సత్కరించారు. డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో మహిళా కార్పొరేటర్లు, ఉద్యోగులు, కార్మికులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి దోహదం

నర్సంపేట: మహిళలు అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జోనా అధ్యక్షతన మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న మహిళాశక్తి క్యాంటీన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పారిశుధ్య మహిళా కార్మికులు, మహిళా ఉద్యోగులు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, ఆర్పీలను సత్కరించారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

ఖిలావరంగల్/కరీమాబాద్/పోచమ్మమైదాన్: వరంగల్ 36వ డివిజన్ చింతల్‌లోని బల్దియా పారిశుధ్య కార్మికులను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేశ్ సన్మానించారు. పడమరకోటలోని అంబేద్కర్ భవనంలో ప్రపంచ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కరీమాబాద్ పరిధిలోని 32, 39, 40, 41, 42, 43వ డివిజన్లలో మహిళలను సత్కరించారు. కరీమాబాద్ అంబేద్కర్‌నగర్‌లో రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు తరాల రాజమణి ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు. ఉర్సు రంగలీలా మైదానంలో మహిళా వాకర్లను సత్కరించారు. మామునూరులోని బెటాలియన్‌లో వేడుకలు నిర్వహించారు. వరంగల్ వాసవీ కాలనీలోని ఇన్నర్‌వీల్ క్లబ్‌లో వేదశ్రీ యోగా హెల్త్ ఫిట్‌నెస్ సెంటర్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వాహకుడు మహేశ్ ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులను సత్కరించారు. దేశాయిపేటలోని సీకేఎం కళాశాల మైదానంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా వాకర్స్‌ను సత్కరించారు. 23వ డివిజన్ కొత్తవాడలో మాజీ కార్పొరేటర్ యెలగం లీలావతీ సత్యనారాయణని సత్కరించారు.

బాలికలు చిన్నప్పటి నుంచే చదువుపై దృష్టి పెట్టాలి

ఖానాపురం/రాయపర్తి/నెక్కొండ/నర్సంపేట/దుగ్గొండి/సంగెం: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నర్సంపేట మహిళా కారాగారం జైలర్ లక్ష్మీశ్రుతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూరులో డీఎస్సీ సాధించిన ప్రత్యూషను జీపీ సిబ్బంది, మంగళవారిపేటలో జీపీ సిబ్బందిని సన్మానించారు. అశోక్‌నగర్ కేజీబీవీలో వేడుకలు నిర్వహించారు. కేజీబీవీలో జైలర్ లక్ష్మీశ్రుతి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థినులు చదువునే ప్యాషన్‌గా మార్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినుల నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈవో శ్రీదేవి, ఎస్‌వో మేనక, డాక్టర్ జేయుడు, సీఆర్టీలు పాల్గొన్నారు. రాయపర్తి మండలకేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్‌లో కరస్పాండెంట్ తంగెళ్ల రవిచంద్ర, హెచ్‌ఎం టీ ఉమాదేవి సారథ్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కాట్రపల్లిలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కాయితోజు సోమన్న నేతృత్వంలో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. నెక్కొండలో నవత యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో పని చేస్తున్న మహిళా పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. నర్సంపేట మండలంలోని లక్నేపల్లి బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన వేడుకలకు నర్సంపేట ఆర్డీవో ఉమారాణి హాజరయ్యారు. అనంతరం ఆర్డీవోను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. దుగ్గొండి మండలంలోని గిర్నిబావి సెంటర్‌లో మహిళా కానిస్టేబుళ్లను ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు సన్మానించారు. పొనకల్‌లో ఎంపీవో శ్రీధర్ గౌడ్ జీపీ కార్యాలయంలో మహిళలను సత్కరించారు. సంగెం మండల సమాఖ్యలో జరిగిన సమావేశానికి కలెక్టర్ సత్యశారద హాజరై కేక్ కట్ చేశారు. మండల సమాఖ్య ప్రతినిధులను ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి సత్కరించారు. అలాగే, విద్యాభారతి పాఠశాలలో విద్యార్థుల మాతృమూర్తులకు పాదపూజ చేసి ఆశీస్సులు పొందారు.

కేక్ కట్ చేసి సంబురాలు..

వరంగల్‌చౌరస్తా/కరీమాబాద్: ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ 27వ డివిజన్ పరిధిలోని ఆర్పీలు వేడుకలు నిర్వహించుకున్నారు. గోవిందరాజస్వామి ఆలయ ఆవరణలో మహిళా సంఘం నాయకులు శ్రీదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ మహిళా సిబ్బందిని సత్కరించారు. సీఐ గోపి, ఎస్సైలు విఠల్, నవీన్‌కుమార్, సాంబయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు. అలాగే, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జన్మభూమి జంక్షన్‌లోని అన్నపూర్ణ కల్యాణ మండపంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సత్యశారద హాజరై మాట్లాడుతూ మహిళలు అవకాశాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, పోశాల పద్మ, గుండు చందన, బైరబోయిన ఉమ పాల్గొన్నారు.

ఖిలావరంగల్: పడమర కోటలో..

ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం ఇస్తున్న లలితాయాదవ్

ఎమ్మెల్సీ కవితను కలిసిన లలిత

కాశీబుగ్గ, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను రైతుబంధు సమితి జిల్లా మాజీ కో ఆర్డినేటర్ ఎల్లావుల లలితాకుమార్ యాదవ్ శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, బీఆర్‌ఎస్ నాయకులు కేతిరి రాజశేఖర్, పత్రి సుభాష్, వెడవెల్లి విజయ్‌కుమార్, మునీసాబేగం, మానుపాటి రమేశ్, ఓని సదానందం, పులిచేరు సురేశ్, మల్లూరి ప్రసాద్ కవితను కలిసిన వారిలో ఉన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలుగొద్దు : రేవూరి

గీసుగొండ, మార్చి 08: ఈ నెల 14 నుంచి కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి మహాజాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు పూర్తి ఏర్పాట్లు చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామిని శనివారం ఆయన దర్శించుకున్నారు. అనంతరం తాగునీటి, పారిశుధ్యం, విద్యుత్, శాంతిభద్రతల పరిరక్షణపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏసీపీ తిరుపతి, ఈవో నాగేశ్వర్‌రావు, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, సీఐ మహేందర్ పాల్గొన్నారు.

14న బీఆర్‌ఎస్ ప్రభబండి : మాజీ జడ్పీటీసీ

ఈ నెల 14న కొమ్మాల జాతరకు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో భారీ ప్రభబండిని కడుతున్నట్లు మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు అన్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు ప్రభలకు అవకాశం కల్పించాలన్నారు. ఆయన వెంట పార్టీ మండల కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బోడకుంట్ల ప్రకాశ్, జైపాల్‌రెడ్డి, అంకతీ నాగేశ్వర్‌రావు, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, రవీందర్‌రెడ్డి, నాగయ్య, లెనిన్, జక్కు మురళి, వీరన్న, రఘుపతిరెడ్డి, గుర్రం రఘు, శ్రీనివాస్, రాజేందర్, అభిలాష్ పాల్గొన్నారు.

డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ సీజ్

వరంగల్, మార్చి 8: రెండేళ్లుగా పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హనుమకొండ సుబేదారిలోని డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్‌ను బల్దియా అధికారులు శనివారం సీజ్ చేశారు. పలుమార్లు యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో బల్దియా పన్నుల విభాగం సిబ్బంది సీజ్ చేశారు. రూ. 2.56 లక్షల పన్ను బకాయి ఉన్నా రెండేళ్లుగా చెల్లించడం లేదని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌వో యూసుఫొద్దీన్, ఆర్‌ఐ దేవరాజు ఉన్నారు.

వేసవిలో నీటి సమస్య తలెత్తొద్దు

నర్సంపేట, మార్చి 8: వేసవిలో నర్సంపేట పట్టణంలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలుత పట్టణంలోని 24 వార్డుల్లో నీటి సరఫరా పనితీరును పరిశీలించారు. ద్వారకపేట శివారులోని ఫిల్టర్‌బెడ్, నర్సరీని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా నీటి సరఫరా, పైపులైన్, చేతి పంపులు, మంచినీటి బావులను పరిశీలించారు. పట్టణంలో నల్లాలు ఉన్న వారికి రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా చేయాలని ఆదేశించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ ఈ జోనా, అధికారులు ఉన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రదీప్

రాజీ మార్గమే రాచమార్గం

నర్సంపేట, మార్చి 8: రాజీ మార్గమే రాచమార్గమని సీనియర్ సివిల్ జడ్జి ప్రదీప్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా నర్సంపేట పట్టణంలోని కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 708 కేసులకు పరిష్కారం లభించింది. 54 కేసులు కాంప్రమైజ్, 23 కేసుల్లో నేరం ఒప్పుకోవడం వల్ల రూ. 99 వేలు జరిమానా రూపకంగా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌లో నేరం ఒప్పుకున్న 621 కేసులకు రూ. 6,80,150 ఫైన్లు, అదేవిధంగా బ్యాంక్‌కు సంబంధించిన 10 కేసులకు రూ. 10,81,172 బ్యాంకులకు చెల్లించేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి బీవీవీ చంద్రప్రసన్న, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యతో ఉద్యోగావకాశాలు

రికార్డులను పరిశీలిస్తున్న అనురాధ

గిర్మాజీపేట, మార్చి 8: కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగాలేక చదువుకోలేని వారి విద్యాభ్యాసాన్ని కొనసాగించడానికి సార్వత్రిక విద్య ఎంతో మేలు చేయడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొందొచ్చని సార్వత్రిక విద్య రాష్ట్ర పరిశీలకురాలు తిప్పని అనురాధ అన్నారు. శనివారం ఆమె మట్టెవాడ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు జరుగుతున్న క్లాసులను శనివారం ఆమె పరిశీలించి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మోడల్ ప్రశ్నాపత్రాలు అందించారు. అనంతరం విద్యార్థులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు స్టడీ సెంటర్ వారు నిర్వహించిన క్లాసుల తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ అజయ్‌బాబు, ఇన్‌చార్జి కో ఆర్డినేటర్ వీ శ్రీనివాసరావు, దేవులపల్లి కిరణ్, షౌకత్ అలీ, రవీందర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం



మాట్లాడుతున్న పెద్దారపు రమేశ్

వరంగల్‌చౌరస్తా, మార్చి 8: ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ అన్నారు. వరంగల్ అండర్‌బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేందుకు ప్రజలను చైతన్యం చేసి, సిద్ధం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నగరంలో పేద, మధ్య తరగతి కుటుంబాలు నివాసముండే ప్రాంతాల్లో సమస్యలు తాండవిస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. 2013 భూసేకరణ చట్టాన్ని వర్తింపజేసి నిర్వాసితులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నగర సమస్యలను మార్చి 12న మున్సిపల్, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అధికారుల తీరునుబట్టి ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నర్ర ప్రతాప్, మాలి ప్రభాకర్, అప్పనపురి నరసయ్య, ఎగ్గె మల్లికార్జున్, నలివెల రవి, రాయినేని ఐలయ్య, పరిమళ గోవర్ధన్, రాజు, జటబోయిన నర్సయ్య, ఏ శివ, అనూష పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

DUPLEX HOUSE FOR SALE



★G+2 New Constructed Duplex House For Sale at Prime Location. Near Hanuman Junction Wgl. Ready to Occupy (Ground Two Car Parking + Single Bed Room, 1&2nd Duplex + Pent House. **Cont: 8985694099.**
NTW-6564

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

పాస్‌పోర్టు పోయినది

★నేను, Sathwika Kodam, D/o Kodam Krishna, R/o H.No. 16-5-110, Peruka-wada, Warangal City & Dist-506002. నేను తేది. 02-03-2025 రోజున మం|| 2 గంటల తరువాత అదాలత్, హన్మకొండ నుండి సుబేదారికి ఆటోలో వెళ్ళే దారిలో నా ఒరిజినల్ **పాస్‌పోర్టు నెం. Y3437537** గలది పోయినది. సెల్: 8008079456.
NTW-000

శ్రీ లక్ష్మిప్రసన్న రియల్ ఎస్టేట్స్

★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-000

పేరు మార్పు

నా పేరు **లకావత్ శోభ, భర్త: లకావత్ సైదా,** (ఆర్మీ నెం. 2615686N), ఇ.నెం. 6-53, KRK తండా, గుండెపురి గ్రామం, తిరుమలగిరి మండలం, సూర్యపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నా పేరు ఇంతకు ముందు **భూక్య శోభ** అని ఉన్నది. ఈ పేరును **లకావత్ శోభ గా** మార్చబడినది. అన్ని రికార్డుల కొరకు.

CHANGE OF NAME & ADDRESS

I, **SWARUPA MUNUKUNTLA D/O JAGANNADHAM,** Nandanam Vill, Inavole Mdl, Hanumakonda, T.G. India. My name and Address Changed from **VEMULA JYOTHI W/O VEMULA RAJU** Residential Address from H.No. 2-27/1, Thirmalapalle, Rayaparthy Mandal Warangal District to **SWARUPA MUNUKUNTLA D/O JAGANNADHAM,** Nandanam Vill, Inavole Mdl, Hanumakonda, T.G. India.

WANTED

jobs Apply Now!

★**లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్** పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

★**AVR ఇన్‌స్టెంట్ గులాబ్ జామున్ మిక్స్** మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354.
NT-329867

కమర్షియల్ స్పేస్‌లు అమ్మకం

★హనుమకొండలో కిరాయిలు వచ్చు 1650, 2500, 6000 Sft. కమర్షియల్ స్పేస్‌లు తక్కువకు అమ్మకానికి కలవు. వెంటనే సంప్ర: సెల్: 9348199922.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కానిస్టేబుళ్ల వసూళ్ల పర్వం!

వర్ధన్నపేట, మార్చి 8: యువకులను టార్గెట్ చేసి కొంతమంది కానిస్టేబుళ్లు వసూళ్లకు పాల్పడుతున్నారు. బహిరంగ స్థలాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి, వారి ఫొటోలు తీసి బెదిరింపులకు పాల్పడుతున్న ఘటనలు తరచూ సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇందులో భాగంగానే శనివారం కూడా కట్ర్యాల గ్రామం నుంచి కొత్తపల్లికి వెళ్లే దారి సమీపంలో ఇద్దరు యువకులు మద్యం సేవిస్తూ ఉన్నారు. ఈ క్రమంలో డ్యూటీలో ఉన్న ఇద్దరు జవాన్లు వారిని బెదించి డబ్బులు వసూలు చేశారనే విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

వర్ధన్నపేట/పర్వతగిరి, మార్చి 8: వర్ధన్నపేటమండలంలోని బొక్కలగూడెం గ్రామం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైంది. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే నాగరాజు కలెక్టర్ సత్యశారద, అధికారులతో కలిసి భూమిపూజ చేశారు. బొక్కలగూడెం(వెంకట్రావుపల్లె)లో 25 మంది పేదలకు పక్కా గృహాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే, పర్వతగిరి మండల పరిధిలోని జమాలపురంలో ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుపోసి, భూమిపూజ చేశారు. అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.

సారా రవాణా చేస్తున్న ఒకరి అరెస్టు

నర్సంపేట, మార్చి 8: మండలంలో సారా రవాణా చేస్తున్న ఒకరిని నర్సంపేట ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. మాదన్నపేట శివారులో శనివారం ఎక్సైజ్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో బుచ్చినాయక్‌తండాకు చెందిన అజ్మీరా చందు తన ద్విచక్ర వాహనంపై గుడుంబా తీసుకెళ్తుండగా, ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. అనంతరం బైక్, ఆరు లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని, చందుపై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి, ఎస్సై శార్వాణి తెలిపారు.

విదేశాలకు వెళ్లొచ్చేసరికి ఇల్లు గుల్ల

కరీమాబాద్, మార్చి 8: ఉర్సులో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన నాగపురి భిక్షపతి 15 రోజుల క్రితం ఇంటికి తాళం వేసి విదేశాలకు వెళ్లాడు. తిరిగి వచ్చి చూడగా తలుపులు ధ్వంసమై ఉన్నాయి. లోపల సామగ్రి చిందరవందరగా పడి ఉంది. రూ. 2.50 లక్షల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అలాగే, తన బైక్ చోరీకి గురైనట్లు బాధితుడు కోరె శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

'కబ్జాకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి'

కరీమాబాద్, మార్చి 8: తప్పుడు పత్రాలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు రజితాకుమారి కోరారు. శనివారం ఖిలావరంగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. సర్వే నంబర్ 362/1లో ఉన్న ఐదెకరాల భూమి తన పూర్వీకుల నుంచి వచ్చిందని, కొందరు తప్పుడు పత్రాలతో కబ్జా చేశారని ఆరోపించారు. అన్ని ఆధారాలతో కోర్టుకు వెళ్లగా, తనకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. స్థలం విషయంలో తనను ఎవరు ఇబ్బంది పెట్టినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట అల్లం నాగరాజు ఉన్నారు.

మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన

కాశీబుగ్గ, మార్చి 8: మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శనను శనివారం కాశీబుగ్గ జంక్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను సవరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఫలితాలను వర్గీకరణ తర్వాతే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజు, మహేందర్, రమేశ్, రాజశేఖర్, ఉదయ్ పాల్గొన్నారు.


ఏసీపీ నందిరాంనాయక్‌తోపాటు సీఐలను సన్మానిస్తున్న ముస్లింలు

ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలి: ఏసీపీ

పోచమ్మమైదాన్, మార్చి 8: నగరంలో ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ అన్నారు. వరంగల్‌లోని అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం పీస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు. ఈ నెల చివరి వారంలో రంజాన్, ఉగాది పండుగలు ఉన్నాయని, హిందూ ముస్లింలందరూ శాంతియుత వాతావరణంలో, ఇతరులకు ఇబ్బంది కలుగకుండా సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం ఏసీపీతోపాటు పలువురు సీఐలను ముస్లిం పెద్దలు సన్మానించారు.

సమాచారాన్ని ప్రదర్శిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

కోనారెడ్డి చెరువు కబ్జాపై విచారణ చేపట్టాలి

బీఆర్‌ఎస్ నాయకుల డిమాండ్

వర్ధన్నపేట, మార్చి 8: మండలకేంద్రంలోని కోనారెడ్డి చెరువు కబ్జాపై ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపట్టి, కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, జిల్లా నాయకులు గుజ్జ గోపాల్‌రావు, సిలువేరు కుమారస్వామి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు శిఖం భూమిని కబ్జా చేయడం వల్ల మత్తడి సామర్థ్యం తగ్గిపోయి కోతకు గురైందని ఆరోపించారు. గతంలో చెరువు మత్తడి 234 మీటర్ల పొడవు ఉండేదని, శిఖం ఆక్రమణకు గురికావడంతో 50 మీటర్లకు తగ్గిపోయిందన్నారు. దమ్మన్నపేటకు వెళ్లే దారిని కూడా ఆక్రమించారన్నారు. 487 ఎకరాల ఆయకట్టు ఉన్న కోనారెడ్డి చెరువు ఆక్రమణకు గురికావడం వల్లే కట్ట కోతకు గురైందన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, తుమ్మల యాకయ్య, మార్త సారంగపాణి, అజీమ్, తిరుపతి, సురేశ్, కొండేటి శ్రీనివాస్, పిట్టల రాజు, నర్సయ్య, సంపత్, రాజశేఖర్, తుమ్మల శ్రీధర్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించి పేరు ప్రతిష్టలు తేవాలి


కొండూరులో యువకులకు క్రికెట్ కిట్లు అందజేస్తున్న లేతాకుల రంగారెడ్డి

రాయపర్తి, మార్చి 8: గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ యువకులు ఉన్నత విద్యాభ్యాసంతో పాటు క్రీడా రంగంలో రాణిస్తూ మండలానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ మండల ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి కోరారు. మండలంలోని కొండూరులో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కమ్యూనిటీ హాల్‌లో శనివారం సంఘం యువజన సభ్యుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సభ్యుల విజ్ఞప్తి మేరకు సమావేశానికి హాజరైన ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులను యువజన సంఘం సభ్యులు తమకు క్రీడా కిట్లు కావాలని కోరగా, వెంటనే క్రికెట్ కిట్లను రంగారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, కర్ర రవీందర్‌రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గజవెల్లి ప్రసాద్, దేశబోయిన ఉపేందర్, పూస కుమార్ పాల్గొన్నారు. అలాగే, మండలంలోని బురహాన్‌పల్లికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త ముత్తారపు రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులతో 50 కిలోల బియ్యం, వంట నూనె, నిత్యావసర వస్తువులు అందజేశారు. అదేవిధంగా కొత్తూరులో సీనియర్ నాయకుడు బొమ్మినేని నారాయణ భార్య దేవకమ్మ మృతి చెందగా, బీఆర్‌ఎస్ నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గొల్లపల్లి రమేశ్, ముంజాల రవీందర్, కిషన్, బాపురెడ్డి, గోనె శ్రీనివాస్, జంగిలి నరేశ్, బాలె కుమార్, దొమ్మాటి అంజయ్య పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు

- కంపెనీ ప్రతినిధులు పరిశీలించాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి


సంగెంలో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ సత్యశారద

సంగెం, మార్చి 8: కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారని, వారిపై కంపెనీ ప్రతినిధులు కన్నేసి ఉంచాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోరారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో టెక్స్‌టైల్ పార్కులో భూములు కోల్పోయిన నిర్వాసితుల కుటుంబాలకు సంగెం, గీసుగొండ మండలాలకు సంగెం శాంతి మండల సమాఖ్యలో కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని శనివారం కలెక్టర్ సత్యశారదతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సంగెం, గీసుగొండ మండలాల సమాఖ్య ప్రతినిధులను ప్రకాశ్‌రెడ్డి సత్కరించారు. టెక్స్‌టైల్ పార్కులో భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు కుట్టు శిక్షణ ఇచ్చి యంగ్‌వన్ కంపెనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, సంగెం, గీసుగొండ తహసీల్దార్లు రాజ్‌కుమార్, రియాజుద్దీన్, ఎంపీడీవో రవీందర్, యంగ్‌వన్ కంపెనీ ప్రతినిధి కృష్ణమూర్తి, మండల సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎం కిషన్ పాల్గొన్నారు.

మహిళలు శక్తి స్వరూపాలు : నాయిని

వరంగల్‌చౌరస్తా, మార్చి 8: మహిళలు శక్తి స్వరూపాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఎంజీఎం హాస్పిటల్‌లో ఐఎన్‌టీయూసీ ఎంజీఎం విభాగం అధ్యక్షురాలు శాంతికుమారి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంజీఎంలో పని ఒత్తిడిని తగ్గించడానికి వివిధ జిల్లాల నుంచి వైద్యులు, ఉద్యోగులు, సుమారు 150 మంది నర్సులను డిప్యుటేషన్‌పై తీసుకొస్తామన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు.